నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం 13 , మే 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



# లోక సభ ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది కట్టుదిట్టం గా నిర్వహించాలి



2లో..

# అక్కడ సాఫ్ట్‌వేర్ ఇక్కడ రేషన్ స్మగ్లర్

సందుకో స్మగ్లర్ తో సంబంధం.ఫోన్ పే తో ట్రాన్జాక్షన్

ప్రతి గింజా కొనాలనే ఆరటం ఆయన సొంతం,

అక్రమ సంపాధనతో బెంగుళూరులో విల్లాలు

అంతా ఆయన కన్నుసన్నల్లోనే

బెంగుళూరు నుండి బెదిరింపులు

బెంగుళూరు అకౌంట్ నుండి లావాదేవీలు

రోజు లోడ్ ఎత్తందే ఆయనకు నిద్రపట్టదటా

సాఫ్ట్ వేర్ లో నెలకు వచ్చే రూ. లచ్చ కంటే ,అక్రమంగా రోజు వచ్చే రూ.లచ్చ ఇష్టమటా..?







**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్:** ఆయన సాఫ్ట్ వేర్ ఎంప్లాయ్ అక్కడ, ఇక్కడ మాత్రం ఆయన రేషన్ బియ్యం స్మగ్లర్. బెంగళూరులో ఉండే కథ కార్యక్రమాలన్నీ కానిచ్చేస్తుంటాడని గుస,గుసలు వినిపిస్తున్నాయి. ఆయన బెంగుళూరులో ఉన్నా అంతా ఆయన కనుసన్నలోనే కార్యాలు జరుగుతాయని, అన్న ,తమ్ముడు తో కలిసి రేషన్ సామ్రాజ్యాన్ని రెండు రాష్ట్రాలలో విస్తరింపజేశాడని. ఎక్కడికక్కడ ఆమ్యామ్యాలతో సరిపెడుతూ, మాట వినకపోతే బెంగుళూరు నుండి బెదిరింపులకు దిగుతూ పని కానిస్తుంటాడని భయంకరమైన నిజాలు వెలికి వస్తున్నాయి. ఆయనకు సాఫ్ట్ వేర్ లో నెలకు వచ్చే రూ.లక్ష జీతం కంటే, బియ్యం వ్యాపారంలో రోజు వచ్చే రూ.లక్షలే చాలా ఇష్టమని మాజీ వ్యాపారులు చెప్తుంటే ఆశ్చర్యం

ఎన్నికల విధుల పట్ల అధికారులు సిబ్బంది

# అప్రమత్తంగా ఉండాలి



రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ గౌతం

**వైరా.సూర్యమేజర్ న్యూస్:** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలోని టీఎస్ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో పార్లమెంట్ ఎన్నికల సామాగ్రి పంపిణీ కి ఎన్నికల అధికారులు సిద్ధం చేసి పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ ఎన్నికల సిబ్బందికి ఈవీఎం బాక్సు ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేశారు ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారి గౌతం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పరిశీలించారు.



అన్ని పోలింగ్ కేంద్రాలలో

# పటిష్టమైన బందోబస్తు

పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం, సూర్య బ్యూరో మే 12:** లోకసభ సాధారణ ఎన్నికలు-2024 పురస్కారించుకొని ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ గ్రామంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పోలీస్ కమిషనర్ సందర్శించి ఎన్నికల బందోబస్తు విధులకు హాజరవుతున్న పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడారు.

స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు

# పకడ్బంధీ చర్యలు..





**ఖమ్మం, సూర్య బ్యూరో మే 12:** స్వేచ్ఛ, న్యాయబద్ద ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు, ఓటర్లను ప్రలోభాలు, ఒత్తిడులు, భయభ్రాంతులకు గురిచేయడం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో 53, ఖమ్మం జిల్లావ్యాప్తంగా 40 ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు అనుక్షణం అప్రమత్తంగా వుంటూ పటిష్ట నిఘా చేపడుతున్నాయని ఆయన అన్నారు. వీటికి తోడు 21 ఎస్ఎస్టి టీములు, 37 ఎంసిసి టీములు, 203 మంది సెక్టార్ అధికారులు క్రియాశీలకంగా పనిచేస్తున్నట్లు ఆయన అన్నారు.

# గ్రామీణ వైద్యులు భయపడాల్సిన పని లేదు..

ఆర్ఎంపీలు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలి..

డాక్టర్ అని బోర్డులు పెట్టరాదు..

ప్రభుత్వ ఆదేశాలను తప్పకుండా పాటించాలి..

గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల



# అక్కడ సాఫ్ట్ వేర్...ఇక్కడ రేషన్ స్మగ్లర్

మొదటిపేజీ తరువాయి

ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో సరుకు ఆయనకు కాకుండా వేరే వారికి ఇస్తే క్షణాలలో బెంగుళూరు నుంచి ఫోన్ చేసి బెదిరిస్తాడని, అవసరమైతే ఆ శాఖలోని అధికారులతోనే వారిని పట్టించి భయభ్రాంతులకు గురి చేసి,ఆయనే సెటల్ మెంట్ చేసి తన దారిలోకి తెచ్చుకుంటాడని, ఆయనకు నచ్చిన రేటు ఇస్తాడని,అధిక ధర అడిగితే తాను సరుకు కొనకుండా,వేరే వారికి అమ్మకుండా ఇబ్బందులకు గురి చేస్తాడని గల్లీ వ్యాపారులు బోరున విలపిస్తున్నారు. ప్రతి సందులో తన అనుచరులను నియమించుకుని, వెనకా, ముందు ఎస్కార్ట్ లను ఏర్పాటు చేసి దర్జాగా వాహనాలను బోర్డర్లు, రాష్ట్ర సరిహద్దులు దాటిస్తాడని ప్రజల నుండి రాష్ట్ర సరిహద్దులలోని ప్రజలు చెప్తుంటే విస్మయం కలిగిస్తుంది. ప్రతి గింజ ఆయనే కొనేలా ప్రణాళికలు రచించడమే కాకుండా ముందస్తుగా వ్యాపారులకు రూ. లక్షలలో అడ్వాన్సులు కూడా అందజేస్తాడని తెలుస్తుంది. అతని బ్యాంక్ అకౌంట్ నుంచి ప్రతి ట్రాన్సాక్షన్ జరుగుతుందని, చోటా మోటా వ్యాపారులకు , ఆమ్యామ్యాలు చెల్లించే వారికి సైతం తన ఫోన్ పే నుంచే డబ్బులు పంపుతుంటాడని సమాచారం. బియ్యం మీద వచ్చిన అక్రమ సంపాదనతో బెంగుళూరులో విల్లాలు ,కాంప్లెక్స్ లు కొన్నట్లు తెలుస్తుంది.ఆయన అక్రమ సంపాదన కొన్ని రోజులు జరగకపోయే సరికి సాఫ్ట్ వేర్ ఉద్యోగాన్ని సైతం పక్కన్న పెట్టి ఆయన స్వయంగా రంగంలోకి దిగి వ్యాపార సామ్రాజ్యాన్ని అంచెలంచెలుగా విస్తరించి మరలా బెంగుళూరుకు చెక్కేసాడని,సోదరులు సాయంతో లక్షలు ఆర్జిస్తూ వచ్చిన అక్రమ సంపాదనలో అందరికి వాటాలు వేస్తూ మూడు పువ్వులు,ఆరు కాయలుగా వ్యాపార సామ్రాజ్యాన్ని నడుపుతున్న బెంగుళూరు సాఫ్ట్ వేర్ నడిపోడి సంగతి చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు అక్రమ బియ్యం వ్యాపారులపై ఉక్కుపాదం మోపి పేదల బియ్యాన్ని గద్దలా తన్నుకుపోకుండా చూడాలని కోరుతున్నారు.

## గ్రామీణ వైద్యులు భయపడాల్సిన పనిలేదు...



**కారేపల్లి మే12:**

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులు ఎవరు భయపడాల్సిన అవసరం లేదని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ లో జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి తో కలిసి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం బోర్డులపై డాక్టర్ అనే పదం ఎక్కడ పెట్టరాదని,అలాగే ఆసుపత్రి లాగా బెడ్లు వేసి నడిపించ రాదని గ్రామీణ వైద్యులకు సూచించారు. అత్యధిక మోతాదు కలిగిన యాంటీబయాటిక్ ఇంజక్షన్లు,ప్రిస్క్రిప్షన్ ప్యాడ్లుతో రోగులకు మందులు రాయడం లాంటి పనులు చేయవద్దన్నారు. నిబంధనలకు అనుగుణంగా ప్రాథమిక వైద్యం మాత్రమే చేసి ఏదైనా రోగికి తీవ్రత అధికంగా ఉంటే సంబంధిత ఆసుపత్రికి సిఫారస్ చేయాలే కానీ అన్నీ తానై వైద్యం చేసి అబాసపాలు కావద్దన్నారు.పెద్ద ఆసుపత్రుల నుండి క్వాలిఫైడ్ డాక్టర్లు సూచించిన మందులను వాడే విధానాలను రోగులకు తెలియజేసి అక్కడ సూచించిన ఇంజక్షన్లు మాత్రమే చేయాలని తెలిపారు. గ్రామీణ వైద్యులకు ప్రతినెల నిర్వహించే మండల సమావేశాలలో క్వాలిఫై డాక్టర్లచే శిక్షణ ఇప్పిస్తున్నామని,ప్రతి గ్రామీణ వైద్యుడు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలని చెప్పడం జరిగిందన్నారు. సంఘం నీవనిబంధనలకు కట్టుబడి ప్రతి గ్రామీణ వైద్యుడు పనిచేయాలని అలా కాకుండా ఎవరైనా నిబంధన అతిక్రమిస్తే సంఘం బాధ్యత వహించదని సూచించారు. ప్రభుత్వ ఆరోగ్య పథకాలలో ప్రతి గ్రామీణ వైద్యుడు భాగస్వాములై ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.

# ఎన్నికల విధుల పట్ల అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా పోలింగ్ అధికారులను అప్రమత్తంగా ఉండాలని కోరారు ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వైరా కొనిజర్ల ఏనుకూరు సింగరేణి జూలూరుపాడు ఐదు మండలాల పరిధిలో గల 252 పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రిని పోలింగ్ సిబ్బందిని నియమించటం జరిగిందని తెలిపారు అసెంబ్లీ సిగ్మెంట్లో 23 సెక్టార్లుగా విభజించి పోలింగ్ ఆఫీసర్స్ అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్స్ ను నియమించి ప్రత్యేక బస్సుల్లో తరలించటం జరిగిందని తెలిపారు రేపు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు పోలింగ్ సిబ్బంది పోలింగ్ బాక్స్ లను భద్రంగా ఉంచాలని పోలింగ్ స్టేషన్లోనే సిబ్బంది బస చేయాలని కోరారు పోలింగ్ శాతం ఎప్పటికప్పుడు జిల్లా అధికారులకు తెలియజేయాలని కోరారు ఖమ్మం పార్లమెంటు పరిధిలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్ల నుంచి పోలింగ్ సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు కలెక్టర్ వెంట పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి సత్యప్రసాద్ పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.





## అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన బందోబస్తు

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల విధులలో పోలీస్ సిబ్బంది నిర్వహించే విధివిధానాలపై పలు సూచనలు చేశారు. సెక్షన్ 144 అమలులో వున్నందున భద్రతపరమైన అన్ని చర్యలు పకడ్బందీగా ఉండేట్లు చూసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ పక్రియ ముగిసిన ఆనంతరం ఈవీఎంలు తిరిగి స్ట్రాంగ్‌రూమ్ కు వచ్చే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.230 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో కేంద్ర బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.

శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా పోలీస్ పెట్రోలింగ్ బృందాలు నిరంతరం ప్రజలకు అందుబాటులో వుంటూ విధులు నిర్వహిస్తున్నట్లు పెర్కొన్నారు. ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించే నేరచరితులను బైండోవర్ చేశామని తెలిపారు.

ఇప్పటికే జిల్లాకు చేరుకున్న 6 కంపెనీల కేంద్ర బలగాలతో పాటు 2391 మంది స్ధానిక పోలీసులు, టిఎస్పీఎస్ బెటాలియన్స్,వివిధ విభాగాల నుండి వచ్చిన పోలీసు సిబ్బంది ఎన్నికల విధులలో పాల్గొంన్నాయని తెలిపారు. పోలింగ్ కు రెండు రోజుల ముందు మద్యం, నగదు అక్రమ రవాణా అయ్యే ఆవకాశం వున్న నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలో వాహనాల తనిఖీలపై మరింత దృష్టి సాధించారని, ఈ నేపథ్యంలో ఈరోజు తెల్లవారుజామున కూసుమంచి పోలీస్ స్టేషన్ పరిధిలో దేవుని తండా వద్ద ఇన్నోవా వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 99.94 లక్షల రూపాయలు గుర్తించి కేసు నమోదు చేసి అదాయపు శాఖ అధికారులకు సమాచారం అందించామని తెలిపారు. ట్రైనీ ఏఎస్పీ మౌనిక, టౌన్ ఏసీపీ రమణమూర్తి, రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.



# స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు..

మొదటిపేజీ తరువాయి

వ్యయ నోడల్ అధికారులు, వ్యయ పరిశీలకులు నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. జిల్లాలో నగదు జప్తు విషయమై పలు కేసులు నమోదు చేసినట్లు ఆయన అన్నారు. కూసుమంచి మండలం దేవునితాండ వద్ద బీఆర్ఎస్ పార్టీ వారు ఓటర్లకు పంచడానికి తీసుకెళ్తున్న రూ. 99,94,000 లను నిఘా అధికారులు పట్టుకొని, నగదు జప్తుచేసి, కేసు నమోదుచేశారన్నారు.

మధిర మండలం నారాయణపురం వద్ద ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు రూ. 1.70 లక్షలు పంపిణీకి తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేశామన్నారు. మధిర మండల కేంద్రంలో ఓటర్లకు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీకి చెందినవారు నగదు పంచుతుండగా పట్టుకొని కేసు నమోదుచేశామన్నారు. మధిరలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు ఓటర్లకు పంచడానికి తరలిస్తున్న రూ. 4,29,500 లను జప్తు చేసి, కేసు నమోదుచేశామన్నారు. ఖమ్మం ఒకటవ టౌన్ పరిధిలో ఓటర్లకు పంచడానికి తీసుకెళ్తున్న రూ. 45,650 లను జప్తు చేసి కేసు నమోదు చేశామన్నారు. కారేపల్లి వద్ద బిజెపి కి చెందిన వారు రూ. 3,46,500 లను ఓటర్లకు పంచడానికి తరలిస్తుండగా నిఘా బృందాలు పట్టుకొని, నగదు జప్తుచేసి కేసు నమోదు చేశామన్నారు. రాజకీయ నేతలు ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం చేస్తే, సంబంధిత అభ్యర్థులపై కేసు నమోదు చేయడం, నగదు, మెటీరియల్, వాహనాల జప్తు చేయడం జరుగుతుందని, ఘటనలో దొరికిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని కఠినచర్యలు చేపట్టడం జరుగుతుందని రిటర్నింగ్ అధికారి అన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నైతికతతో ఓటు వేయాలని, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల వారు తమవంతు సహకారం అందించాలని రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తెట్టెలపాడులో చెరువులో మట్టి తవ్వకాలు.

**నిబంధనలకు విరుద్ధంగా పెద్ద గుంతలు.**

**పిండిప్రోలు గ్రామానికి చెందిన ఒక బడా కాంట్రాక్టర్.**

**పట్టించుకోని అధికారులు.**

**తిరుమలాయ పాలెం సూర్య మేజర్ న్యూస్**

కొంతమంది ధనదాహానికి భూమాతకు గర్భశోకం మిగులుతుంది అడిగేవాడు లేక అడ్డుకునే వారు రాక... అడ్డగోలుగా చెరువు మట్టి తవ్వకాలతో చెలరేగిపోతున్నారు చెరువులో నీళ్లు తగ్గటంతో యంత్రాల బకెట్లు దింపుతూ యదేచ్ఛగా మట్టి మాఫియా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా రైతులు పేదల ముసుగులో మట్టి తోలుకుంటూ జేబులు నింపుకుంటున్నారు తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన ఒక బడా కాంట్రాక్టర్ జెసిబి సహాయంతో తెట్టెలపాడుగ్రామంలోని చెరువు నుంచి అక్రమంగా మట్టిని తవ్వుతూ ఒక్క ట్రక్కు మట్టి వెయ్యి రూపాయల నుంచి పదిహేను వందల రూపాయల వరకు వరకు అమ్మి సొమ్ము చేసుకుంటునడు ,అంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. రైతుల పేరుతో ఒండ్రు మట్టి పేరు చెప్పి పెద్దఎత్తున చెరువు మట్టిని తరలిస్తున్నారు వేసవిలో మండల వ్యాప్తంగా ఉన్న చెరువుల్లో నీరు ఇంకిపోయింది. దీంతో పలు రంగాల్లో ఉన్న వ్యాపారులు చెరువుల్లో మట్టి తరలించే పనిలో మునిగారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెరువు మట్టిని నిర్దేశించిన లోతుకు మించకుండా అనుమతి తీసుకొని పంట పొలాలకు మాత్రమే తరలించాలి. కానీ తెట్టెలపాడు చెరువులో మాత్రం ఇష్టానుసారం పెద్ద పెద్ద గుంతలు పెట్టి మట్టిని తరలిస్తున్నారు. చెరువులో పెద్ద గుంతలు ఎలా పెడతారని పలువురు రైతులు ప్రశ్నించగా తమకు అనుమతి ఉందని, అనుమతి తీసుకున్నాకే మట్టి తరలిస్తున్నామని ట్రాక్టర్, జేసీబీ యజమానులు సమాధానమిస్తున్నట్లు రైతులు పేర్కొన్నారు. చెరువులో గుంతలు పెట్టి మట్టిని తీయడం ద్వారా చెరువులో నీళు ఉన్న సమయంలో పశువులు, వాటి కాపరులు ప్రమాదవశాత్తు పడి మృతి చెందే అవకాశం ఉంటుంది. ఇంతకు ముందు కూడా పలుమార్లు చెరువుమట్టి కబ్జాకు గురైనట్లు పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.





# లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు





**వైరా.సూర్యమేజర్ న్యూస్:**

మహిళలకు వివిధ రకాలైన ప్రోత్సాహకాలు అందించాలనే ఉద్దేశంతో లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో ఈరోజు మహిళలకు వివిధ సేవలు అందించడమైందని ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అధ్యక్షతన స్థానిక బాలాజీ టవర్స్ నందు జరిగిన క్లబ్ సభ్యుల పెళ్లిరోజు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడినారు. చింతోజు నాగేశ్వరరావు సీత పెళ్లిరోజును పురస్కరించుకొని నర్సింగ్ కోర్స్ చేస్తున్న ఖమ్మం కు చెందిన కావ్య కు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించినారు. క్లబ్ సహాయ కార్యదర్శి కొల్లా రాంబాబు నాగమణి పెళ్లి రోజున పురస్కరించుకొని పెనుబల్లి మండలం తాళ్ల పెంటకు చెందిన నడిపల్లి శ్రీదేవికి ఉపాధి నిమిత్తం 7000/- రూపాయలు విలువచేసే కుట్టు మిషన్ పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, రీజన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, కార్యదర్శి అబ్బూరి రమేష్, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, సీత సహాయకార్యదర్శి కొల్ల రాంబాబు గజ్జల కృష్ణమూర్తి, వనమా వెంకటేష్, కొమిరిశెట్టి శ్రీధర్, మిట్టపల్లి శ్రీనివాసరావు, బండారు సరిత, కన్యదారి హనుమాయమ్మ, రాయపూడి వెంకటేష్, మిట్టపల్లి నాగేశ్వరరావు, చెరుకూరి శ్రీనివాసరావు,%%. బుచ్చి రామారావు,పెనుగొండ రిషివర్ష, కావ్య,చారి, చెరుకూరి వాసవి తదితరులు పాల్గొని పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేసినారు.

# శ్రీ కోటమైసమ్మ తల్లి ఆలయానికి ఏసి వితరణ..




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే12)మండలం ఉసిరికాయలపల్లిలో కొలువై ఉన్న శ్రీకోటమైసమ్మ తల్లి ఆలయానికి ఖమ్మంకు చెందిన సామినేని గంగాధర్%-%క్రిష్ణవేణి దంపతులు ఏసీ (ఎయిడ్ కండీషనర్)ను వితరణ చేశారు.ఆమ్మవారి గర్భగుడిలో ఏర్పాటు చేయటానికి సామినేని గంగాధర్ దంపతులు రూ.40వేల విలువైన ఏసీ ఆలయ ఆర్చకులు కొత్తలంక కైలాసశర్మ, మేనేజర్ మూడు మోహన్‌చౌహన్‌కు అందజేశారు.ఈసందర్బంగా ఆలయ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాబి రామారావు, ఈవో వేణుగోపాలచార్యులు మాట్లాడుతూ దేవస్థానం అభివృద్దిలో దాతలు బాగస్వామ్యం కావాలని కోరారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఇల్లందు ఆలయ ఈవో భీమవరపు సూర్య ప్రకాష్ రావు,సామినేని వెంకటేశ్వర్లు, వాణిశ్రీ, భీమవరపు శ్రీనివాసరావు,గాలి రంగారావు,రమాదేవి,వసంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు లోడింగ్ తగ్గిస్తే ఆత్మహత్యలే శరణ్యం

**అప్పుల భారమైన కిస్తీలు కడుతూ లారీలు నడుపుతున్నాం**

**40 శాతం బొగ్గు తగ్గకుండా రవాణా చేయు అవకాశం కల్పించండి**

**లారీ టిప్పర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్**

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి సంస్థ ద్వారా అనేక రకాలుగా నష్టపోయిన తాము, బతుకు బండిని లాగించుట కొరకు చివరి అవకాశంగా అప్పులు భారమైన ఫైనాన్సు లో లారీలను తెచ్చి నడుపుకుంటున్నామని, సింగరేణి సంస్థ రైల్ మార్గం ద్వారా బొగ్గు రవాణా చేస్తూ లారీలకు లోడింగ్ తగ్గించి మా కడుపులు కొడుతుందని ఇలా అయితే మాకు ఆత్మహత్యలే శరణ్యమని దీ లారీ టిప్పర్స్, ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణంలోని జివిఆర్ పార్కు వద్దగల లారీ ఆఫీస్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అసోసియేషన్ లారీలకు 40% నాణ్యతతో కూడిన బొగ్గు లోడింగ్ ఇప్పించాలని, ప్రస్తుతం నాణ్యమైన బొగ్గును ఇవ్వని కారణంగా ఫ్యాక్టరీలు పర్మిట్స్ క్యాన్సిల్ చేస్తున్నాయని, ఈ విషయం తమ దృష్టికి అనేకమార్లు తీసుకువచ్చిన చర్యలు తీసుకోకపోగా, పర్మిట్స్ తెచ్చుకుంటే బొగ్గు ఇస్తామని తెలుపుతున్నారని, గతంలో తామెప్పుడూ పర్మిట్స్ తెచ్చుకోలేదని, కావున సింగరేణి యాజమాన్యం వివిధ ఏరియాలలో గల ఫ్యాక్టరీ యాజమాన్యాలతో మాట్లాడి, వారు తమ వద్ద ఖరీదు చేసిన నాణ్యమైన బొగ్గును అందించి, మాకు 40% లోడింగ్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అద్యక్షుడు కొండపల్లి రమేష్ రెడ్డి,సెక్రటరీ కీజర్, విశ్వనాథం,పిఎల్ ప్రసాద్,నజీర్,లియాఖత్,కోటిరెడ్డి,ఎస్కే రహీం,చెన్నాచారి,విజయ్ కుమార్,రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక

**అధ్యక్షులుగా చింతల వసంతరావు**

**ఉపాధ్యక్షులుగా ఎస్ కే రఫీ**

**ప్రధాన కార్యదర్శిగా సత్తెన పల్లి లక్ష్మణ చారి**



**వైరా.సూర్యమేజర్ న్యూస్:**

వైరా నియోజకవర్గ కేంద్రంలో వైరా నియోజకవర్గ ఎలక్ట్రాన్ మీడియా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. వైరా రిజర్వాయర్ వద్ద ఏర్పాటుచేసిన ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సమావేశంలో నూతన అధ్యక్షుడిగా చింతల వసంతరావు. ఉపాధ్యక్షుడిగా ఎస్కే రఫీ .ప్రధాన కార్యదర్శిగా సత్తెనపల్లి లక్ష్మణాచారి. తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన వసంతరావు మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలోని గత 15 . 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల ప్రధాన కోరిక ఇంటి స్థలాల సాధన హెల్త్ కార్డుల విషయంలో జర్నలిస్టుల భీమా సమస్యల పరిష్కారం కై చొరవ చూపుతానని స్థానిక ఎమ్మెల్యే మంత్రుల దృష్టికి తీసుకెళ్తానని ఆయన అన్నారు. గౌరవ అధ్యక్షునిగా మామిళ్ళపల్లి విజయ్, సహాయ ఉపాధ్యక్షులుగా మఠం దినేష్ కుమార్, జి ప్రశాంత్, కోశాధికారిగా రేచర్ల నాగరాజు, తదితరులను ఎన్నుకోవడం జరిగింది ఈ సమావేశంలో భూక్య శ్రీనివాసరావు, నెమలికొండ గోవిందా చారి, ధర్మపురి రవితేజ, మాచర్ల యోగానంద్, సత్తెనపల్లి నరసింహారావు, నోముల తిరుమల రావు, ఆత్మకూరు శేషగిరిరావు, పమ్మి రాజు, గొల్లమందల బాబు, సురేష్ సాదం సాయి లిఖిత్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే పోలింగ్

**ఈవీఎంలతో కదిలిన ఎన్నికల సిబ్బంది**

**పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు**

**ఏ.సి.పి అనిశెట్టి రఘు.**

**ఎన్నికల ప్రశాంతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి..**

**ఎన్నికల అధికారి,కల్లూరు ఆర్.డి.ఓ రాజేంద్ర గౌడ్,ఎన్నికల అబ్జర్వర్ సంజయ్ జి కోల్టేలు**

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**



సార్వత్రిక ఎన్నికల పోలింగ్ కు అధికారులు చురుగ్గా ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆదివారం సాయంత్రం పట్టణంలోని జ్యోతి నిలయంలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఈవీఎంలు, వివి ప్యాడ్ లను పంపిణీ చేశారు. ఈవీఎంలను అందుకున్న సిబ్బంది వారికి కేటాయించిన కేంద్రాలకు పయనమయ్యారు. సత్తుపల్లి నియోజకవర్గం లోని ఏడు మండలాల్లో మొత్తం 294 పోలింగ్ బూత్ లలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగింవుకోనున్నారు. ఎన్నికల కోసం 327 పీవోలు, 327 ఏపీవోలు, 734 మంది ఓపిఓ లు , 23 మైక్రో అబ్జర్వర్లు , 28 రూట్లు పని చేస్తుంటారని,ఈ.వి.ఎంలు,సిబ్బందిని తరలించటానికి 70 బస్సులు ఉపయోగించటం జరిగిందని ఎన్నికల అధికారి,కల్లూరు ఆర్.డి.ఓ రాజేంద్ర గౌడ్,ఎన్నికల అబ్జర్వర్ సంజయ్ జి కోల్టేలు తెలిపారు. అదేవిధంగా సత్తుపల్లి డివిజన్ లో పార్లమెంట్ ఎన్నిక ప్రశాంతంగా జరిగేందుకు మొత్తం 1540 మంది పోలీసులు విధుల్లో ఉంటున్నట్లుగా ఏసిపి అనిశెట్టి రఘు తెలిపారు. ఇద్దరు ఏసీపీలు, ఐదుగురు సీఐలు, 24 మంది ఎస్ఐలు, 439 మంది కానిస్టేబుళ్లు, 65 మంది హోంగార్డులు, నలుగురు మహిళా పోలీసులు, 1000 మంది కేంద్ర బలగాలు విధుల్లో ఉంటారన్నారు.నియోజవర్గంలో 16 సమస్యాత్మక గ్రామాలను గుర్తించామని, వాటిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని ఏ.సి.పి అనిశెట్టి రఘు తెలిపారు. నియోజవర్గంలో మొత్తం ఐదు ప్రాంతాల్లో అంతర్రాష్ట్ర చెక్ పోస్టు ఏర్పాటు చేశామని, నేటితో వాటి నిర్వహణ ముగుస్తుందన్నారు. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. నియోజవర్గంలో 144వ సెక్షన్ అమల్లో ఉందని, గుంపులు, గుంపులుగా తిరిగినా, నిర్ణీత సమయం ముగిసిన తర్వాత ప్రజలు రోడ్లమీద తిరిగినా, జయప జయాలపై బెట్టింగు కలుపుతున్నా, ఎక్కడైనా బెల్ట్ షాపులు నడుస్తున్నా, బ్లాక్ లో మద్యం విక్రయిస్తున్నా. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే చర్యలు నడిచినా చట్టపరమైన చర్యలు తప్పవని. హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ఎలాంటి ఒత్తిడి లేకుండా వినియోగించుకోవాలని సూచించారు. ఎవరైనా దొంగ ఓటింగ్ కు పాల్పడితే నిర్దాక్షిణ్యంగా అదుపులోకి తీసుకొని చట్టపరమైన చర్యలు చేపడతామన్నారు.







## రామసహాయాన్ని అత్యదిక మెజార్టీతో గెలిపిద్దాం

### మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులు రామిశెట్టి సుబ్బారావు



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మున్నూరు కాపు సోదరలను ,ఖమ్మం జిల్లా మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులు రామిశెట్టి సుబ్బారావు కోరారు. రామ సాహయం గెలుపును సోనియా గాంధీకి బహుమతిగా అందించి ,రాహుల్ గాంధీని ప్రధాని మంత్రిగా చూడాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మున్నూరు కాపు కులస్తులపై ఉన్న ప్రేమతో కార్పొరేషన్ కేటాయించిందని, ఓటుతో వారికి మన కృతజ్ఞతలు తెలపాలన్నారు. జిల్లాలో ఉన్న మున్నూరు కాపులు ఐక్యమత్యంతో కాంగ్రెస్ పార్టీకి తప్పకుండా ఓట్లు వేయాలని అత్యధిక మెజార్టీతో రామ సహాయం రఘు రాం రెడ్డి ని గెలిపించాలని పిలుపునిచ్చారు.

## బాబా దేవాలయం మహా అన్నదానం..

### కారేపల్లిలో ముగిసిన బాబా ఉత్సవాలు..





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే12) మండల కేంద్రములో సాయిబాబా ఆలయంలో 25 వార్షికోత్సవ సందర్భంగా చివరిరోజైన ఆదివారం సాయిబాబా భక్త మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు,మహా అన్నదానం నిర్వహించారు.అలాగే అర్చకులు నాగసాయి శర్మ ఆధ్వర్యంలో మూల మంత్ర హెూమాలు,పూర్ణాహుతి,ఆలయ శిఖరాభిషేకం తో పాటు సాయిబాబాకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యలమంచిలి సూర్యనారాయణ, నేదునూరి నరేష్,నేదునూరి విఠల్ దుగ్గినేని హనుమంతరావు,బుచ్చిబాబు, ఇందుర్తి సురేందర్ రెడ్డి,సూర్యదేవర వెంకటేశ్వర్లు,సురేందర్ మనియార్,రాము ధరక్, చౌడవరపు రమేష్,చిన్ని శ్రీనివాసరావు,పర్సా సనత్ కుమార్, ప్రసాదు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మండలంలో నగదు పట్టివేత...

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే12)మండల పరిధిలోని ముత్యాలగూడెం సమీపంలో ఆదివారం కారులో తరలిస్తున్న పైకాన్ని ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు పట్టుకున్నారు.తనిఖీలలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు ముత్యాలగూడెం వైపు వెళ్తుండగా అనుమాన స్పదంగా నిలిచిన కారు కనిపించింది.ఆ కారును తనిఖీ చేసిన అధికారులు దానిలో ఇద్దరు బీజేపీ కార్యకర్తల నుండి రూ.345500 పైకంను స్వాధీనం చేసుకున్నారు.వాటిని చేశారు. దీనికి సంబంధించి ఎన్నికల అధికారుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎన్.రాజారాం తెలిపారు.



# లోక సభ ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది కట్టుదిట్టం గా నిర్వహించాలి

**ఖమ్మం, సూర్య బ్యూరో మే 12:**

లోకసభ ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది కట్టుదిట్టంగా నిర్వహించాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఆదివారం ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఖమ్మం, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవిఎం యంత్రాలను సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అప్పజెప్పాలని, రిజర్వ్ ఈవీఎం యంత్రాలు, రిజర్వు పోలింగ్ సామాగ్రి సెక్టార్ అధికారుల వద్ద భద్రంగా ఉండాలని, సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలను తూ.చా. తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి అందజేసే కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలలో సజావుగా పోలింగ్ జరిగేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేసామని అన్నారు. ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, ఖమ్మం జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం, అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటలకు పోలింగ్ జరుగుతుందన్నారు. ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఉన్న 1896 పోలింగ్ కేంద్రాల వద్ద మే -13న ఖమ్మం పార్లమెంటు స్థానానికి పోలింగ్ నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని, వేసవి దృష్టిలో ఉంచుకొని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రజలకు అవసరమైన చల్లని నీరు, క్యూలైన్ల వద్ద టెంట్, ఇతర సౌకర్యాలు కల్పించామని అన్నారు. జిల్లాలోనీ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించామని తెలిపారు. ఓటర్లందరూ తప్పనిసరిగా మే 13న జరిగే పోలింగ్ లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. జిల్లాలో ఎవరైనా ప్రలోభాలకు గురి చేయటం, ఉల్లంఘన లు దృష్టికి వస్తే సి%-%విజిల్ యాప్‌కు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, సహాయ రిటర్నింగ్ అధికారులు ఆదర్శ్ సురభి, ఎం. రాజేశ్వరి, అధికారులు, తదితరులు ఉన్నారు.





























# జిల్లా ప్రజలంతా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**-మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో భద్రతాపరమైన చర్యలు**
**-2500 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు**
**-ఎస్పీ రోహిత్ రాజు**




కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)- పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా భద్రతాపరమైన అన్ని రకాల చర్యలను పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వెల్లడించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 2500 మంది పోలీసులతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలోని 971 పోలింగ్ కేంద్రాలలో జరగబోయే ఓటింగ్లో ప్రజలంతా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్స్లు,ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, మంటను ప్రేరేపించే వస్తువులకు అనుమతి లేదని, ప్రజలంతా ఇట్టి విషయాన్ని గమనించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ ను ఖచ్చితంగా అమలయ్యే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలియజేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పోలింగ్ కేంద్రాలలో గానీ, పరిసర ప్రాంతాల్లో గానీ ఓటర్లను ప్రలోభ పెట్టె వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరైనా నగదు,మద్యం , ఇతరత్రా వస్తువులను ఎవరైనా పంపిణీ చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి గానీ,సీ-విజిల్ యాప్ ద్వారా గానీ ఫిర్యాదు చేసి సమాచారం అందజేయాలని కోరారు. పోలింగ్ కేంద్రాల నుండి 100 మీటర్ల దూరంలో ఎవరూ ఉండరాదని,ఎన్నికల నియమావళి ప్రకారం పోలీసులు చేపట్టే చర్యలను అతిక్రమిస్తే అట్టి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కావున ప్రజాస్వామ్య బద్ధంగా జరిగే పోలింగ్ ప్రక్రియకు ప్రతి ఒక్కరూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది

**- ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.**





కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆదివారం పరిశీలించారు. కొత్తగూడెం నియోజకవర్గానికి సంబంధించి 253 పోలింగ్ కేంద్రాలకు గాను శ్రీ రామచంద్ర డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరును కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలోని 253 పోలింగ్ కేంద్రాలకు గాను 1212 మంది ఎన్నికల సిబ్బందిని కేటాయించామని, దానిలో పిఓలు 303, ఏపీవోలు 303, ఓపిఓలు 606 మందిని ఎన్నికల విధులు నిర్వహించుటకు గాను కేటాయించామని తెలిపారు. సామాగ్రి మరియు ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేర్చుటకు గాను 49 బస్సులను అందుబాటులో ఉంచామని, అదనంగా 3 బస్సులను అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఆదివారం ఉదయం 7 గంటల నుండి ఎన్నికల సిబ్బందికి సామాగ్రి పంపిణీ చేపట్టామని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో సిబ్బందికి అన్ని సదుపాయాలు కల్పించామని ఆమె తెలిపారు. త్రాగునీరు,వైద్య శిబిరం,అల్పాహారం, భోజన వసతి షామీయానాలు ఇతర వస్తువులు ఏర్పాటు చేయగా, పిఓలు ఏపీవోలు ఓపిఓలతో కూడిన బృందాలని హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పక్కగా అందించాలని, చెక్ లిస్ట్ ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది సరిచూసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్దకు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలాగా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన తమ దృష్టికి తేవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధు, తాసిల్దార్ పుల్లయ్య, చుంచుపల్లి డిప్యూటీ తాసిల్దార్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు భారం కాదు.. బాధ్యత

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.**



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) - జిల్లాలో జరుగు పార్లమెంట్ ఎన్నికల్లో అర్హులందరూ ఓటు హక్కు బాధ్యతగా వినియోగించుకోవాలని, ఓటు హక్కు భారం కాదు, బాధ్యత అని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం భారత పౌరులకు కల్పించిన ఓటు హక్కు వజ్రాయుధమని చెప్పారు. సమర్ధవంతమైన నాయకుడిని ఎన్నుకునే అకాశం ఓటు హక్కు ద్వారా మాత్రమే ఉంటుందని తెలిపారు. జిల్లాలో 100% ఓటింగ్ జరిగేలా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆమె తెలిపారు.పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, నీడ, ఫ్యాన్‌లు తదితర సౌకర్యాలు అన్ని కల్పించామని తెలిపారు. జిల్లాలో రేపు ఉదయం 7 గంటల నుంచి 4 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలో పార్లమెంటు ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రతి రైలులో సాధారణ భోగీలను ఐదుకు పెంచాలి

**- ప్రధానమంత్రి దివ్య సన్నిధికి దేశవ్యాప్త కోటి ఉత్తరాల గాంధేయ మార్గంలో విజ్ఞప్తి**
**- రైలులో ఐదు సాధారణ బోగీల సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్**
**-దేశవ్యాప్త కోటి ఉత్తరాల కార్యక్రమానికి మద్దతు తెలిపిన జబర్దస్త్ ఫేమ్ రాజమౌళి**



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-ప్రతి రైలులో సాధారణ భోగీ ల సంఖ్యను ఐదుకు పెంచాలని ఐదు సాధారణ భోగీల సాధన సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు సాధన సమితి జాతీయ కన్వీనర్, జాతీయఅవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ దేశవ్యాప్త కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొట్టమొదటి కార్యక్రమం ఇల్లందు కేంద్రంలో నిర్వహించారు. ఐదు సాధారణ భోగీల సాధన కోసం ప్రధానమంత్రికి దేశవ్యాప్తంగా కోటి ఉత్తరాల గాంధీ మార్గంలో ఉద్యమాన్ని వివిధ ప్రాంతాల్లో ప్రజలను చైతన్యం చేస్తూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు దేశవ్యాప్తంగా సుమారు 80 కోట్ల మంది రైళ్ల ద్వారా ప్రయాణిస్తున్నట్లు అనధికార అంచనా ఉండగా, ఈ ప్రయాణంలో జనరల్ బోగీల్లో ప్రయాణించే సామాన్యుల పరిస్థితి దయనీయంగా ఆగమ్య గోచరంగా ఉంటుందని,సీట్లు తక్కువగా ఉండటం,బోగీల్లో స్థలం లేకపోవడం, తొక్కిసలాటలు, గాయాలు, కొన్ని సందర్భాల్లో తీవ్ర గాయాలై చిన్నారుల ప్రాణాలు పోయిన సందర్భాలు కూడా ఉన్నాయని ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ అశోక్ పరికిపండ్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని భారతదేశంలోని ప్రతి ఒక్కరూ ఒక సామాజిక బాధ్యతగా టు, ది ప్రైమ్ మినిస్టర్, ప్రైమ్ మినిస్టర్ ఆఫీస్, 152 సౌత్ బ్లాక్, రైసినా హిల్స్, న్యూఢిల్లీ-110011 చిరునామాకు మన బాధను, డిమాండ్ ను అభిప్రాయాల్ని తెలుపుతూ ఉత్తరం రాసి పంపాలని, 100 మందితో రాయించాలని, ఈ విషయాన్ని వందమందికి వాట్సప్ గ్రూపులలో షేర్ చేయాలని కోరారు. అంతేకాకుండా వివరాలకు 9989310141 లలో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జబర్దస్త్ ఫేమ్ వర్ధమాన యాక్టర్ రాజమౌళి పాల్గొని ఉత్తరాలు రాసి పోస్ట్ డబ్బాలో వేసి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డప్పు కళాకారుడు డప్పు శ్రీను, గాయకులుదర్శనం యుగంధర్, గడ్డం విష్ణు తో పాటు ఇల్లందు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఉత్తరాల కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

## ఘనంగా మదర్స్ డే, సిస్టర్స్ డే

చుంచుపల్లి ,సూర్య (మేజర్ న్యూస్)-మండలపరిధిలోని శేషగిరినగర్ లో మదర్స్ డే, సిస్టర్స్ డే,( నర్సులు ) ను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాతృమూర్తులకు, నర్సులకు శుభాకాంక్షలు తెలుపుతూ మాతృమూర్తులకు, ప్రభుత్వ ఆసుపత్రి నర్సులకు, శాలువాలు కప్పి స్వీట్స్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ,ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ, కేఆర్‌కే మదర్ దీవెనట్రస్ట్, మహిళ,సమాఖ్య, నాయకురాళ్లు పాకాల లక్ష్మి, కరిష రత్నకుమారి, మెదిని లక్ష్మి, భాగ్యలక్ష్మి, ఎం విజయలక్ష్మి, సరోజ,రమ్య, షమీమ్, శాంతి, నాగమణి, ప్రమీల, పుష్ప,రేణిగుంట్ల లక్ష్మి, విజయ,అనిత తదితరులు పాల్గొన్నారు.



# భద్రతా వలయంలో చర్ల మండలం

**-ఎన్నికల నిర్వహణ సవాలుగా ం తీసుకున్న పోలీసులు**

**-మీ భద్రత మా బాధ్యత అంటున్న పోలీసులు**

**-సమస్యాత్మక కేంద్రాలను అధీనంలోకి తీసుకున్న భద్రతా బలగాలు**







చర్ల, సూర్య (మేజర్ న్యూస్)– పటిష్టమైన భద్రతా వలయంలో చర్ల మండలంలో నేడు పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలోనే అత్యంత మావోయిస్టు ప్రభావిత మండలంగా పేరుపడ్డ చర్ల మండలంలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ పోలీసులు సవాలుగా తీసుకున్నారు. మూడు రోజుల ముందు నుండే మండలంలోని మారుమూల గ్రామాలకు వెళ్లే రహదారులను,కల్వర్టులను బాంబు స్క్వాడ్ సహాయంతో విస్తృతంగా తనిఖీలు చేశారు. నిరంతరం వాహన తనిఖీలు చేస్తున్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో చర్ల సీఐ రాజు వర్మ నేతృత్వంలో సివిల్ పోలీసులు, సిఆర్పిఎఫ్ జవానులు, స్పెషల్ పార్టీ పోలీసులతో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. మండలంలో సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలను ఇప్పటికే భద్రతా బలగాలు తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. ఎన్నికలను బహిష్కరించాలని మావోయిస్టులు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలింగ్ ప్రక్రియకు ఎటువంటి ఆటంకం కలగకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్తలు చేపడుతున్నారు. తెలంగాణా, చతిస్గడ్ రాష్ట్రాల సరిహద్దుల్లోని అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు విస్తృతంగా కూంబింగ్ చేపట్టారు. ఒకపక్క ఎన్నికలు బహిష్కరించాలని మావోయిస్టులు పిలుపునిస్తుంటే మరొక పక్క మీ భద్రతకు మాదీ భరోసా,రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. చర్ల మండలంలోని మారుమూల గ్రామాలైన పూసుగుప్ప, ఉంజుపల్లి, వద్దిపేట, తిప్పాపురం, పెద్దమిడిసిలేరు,చెన్నాపురం, కుర్నపల్లి గ్రామాలకు భద్రతా బలగాలు చేరుకున్నాయి. అటవీ ప్రాంత గ్రామాలలో ఉన్న సిఆర్పిఎఫ్ క్యాంపులకు అదనపు బలగాలు కూడా చేరుకున్నాయి.ఏదేమైనా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ ఎన్నికలను విజయవంతం చేయాలని దృఢ నిశ్చయంతో పోలీసులు ఉన్నారు.

## అమ్మ ప్రేమకు ప్రపంచంలో ఏదీ సాటి రాదు



చర్ల, సూర్య (మేజర్ న్యూస్)– జాతీయ మాతృ దినోత్సవ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో మీకోసం మేమున్నాం స్వచ్ఛంద సంస్థ, రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి ఆంజనేయులు సంయుక్త ఆధ్వర్యంలో మాతృమూర్తులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం భద్రాచలానికి చెందిన గైనకాలజిస్ట్ డాక్టర్ అక్కినేని శ్రీకాంతిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ మాతృమూర్తిని గౌరవిస్తే భగవంతుడిని పూజించినట్లేనని, మానవుడికి భగవంతుడిని పరిచయం చేసేది కూడా మాతృమూర్తేనని అన్నారు. అమ్మ ప్రేమకు సృష్టిలో ఏదీ సాటి రాదని అన్నారు. నేటి సమాజంలో కొందరు కొడుకులు అమ్మలను వృద్ధాశ్రమంలో, అనాధాశ్రమాలలో చేరుస్తున్నారని, ఇది అత్యంత దారుణమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. నవ మాసాలు మోసి తన పొత్తిళ్లలో ఎత్తుకొని బిడ్డలను పెంచిన తల్లి ప్రేమకు ప్రపంచంలో ఏదీ సాటి రాదని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లూరి మురళి, ఉమ్మలేటి మల్లికార్జునరావు, ఆర్.ఎం.పి రంగారావు, చంటి, రిత్విక్, మీసాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సందర్భంగా కార్మికులకు వేతనం తో కూడిన సెలవులు ఇవ్వాలి

**-సీఐటీయు**




ఇల్లందు టౌన్,సూర్య( మేజర్ న్యూస్ )– షాపులలో, మాల్స్, పెట్రోల్ బంక్ సినిమా,గ్యాస్ డెలివరీ కార్మికులు, అన్ని రకాల పనులు చేసే కార్మికులకు వేతనం తో కూడిన సెలవులు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి కార్మిక శాఖ అధికారులను కోరారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ అన్ని రకాల పనులు చేసే కార్మికులకు వేతనం తో కూడిన సెలవులు ఇవ్వాల ని చెప్పారని ఆ ప్రకారం అన్ని రకాల పనులు చేసే కార్మికులకు వేతనం తో కూడిన సెలవులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అత్యవసర సేవలు చేసే కార్మికులకు అదనపు వేతనం ఇవ్వాలని అన్నారు.ఇల్లందులో షాప్ ఎంప్లాయిస్ యూనియన్ సమావేశం లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ జారీ చేసిన ఉత్తర్వులను అన్నిరకాల యాజమాన్యాలు అమలు చేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు. ఈ సమావేశం సీఐటీయూ ఇల్లందు మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరుగగా పద్మ,రావు,రాజు, కుమార్ విజయ సంతోష కౌసల్య కోటమ్మ సుజాత రాణి మంగ భవాని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య మహాసభ ఆధ్వర్యంలో పేద కుటుంబానికి నిత్యావసర సరుకులు, బియ్యం పంపిణి

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్, కొత్తగూడెం ఛాంబర్ అఫ్ కామర్స్ ప్రెసిడెంట్ కొదుమూరి శ్రీనివాస్ ఝాన్సీరాణి దంపతుల 40వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఆర్య వైశ్య మహాసభ కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు దారా నగేష్, ప్రధాన కార్యదర్శి జూలూరు ఆనంద్ ఆధ్వర్యంలో పేద కుటుంబానికి ఒక నెల నిత్యావసర సరుకులు, బియ్యం ను ఆదివారం అందచేయ్యటం జరిగినది. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు నరేంద్రుల రిషి కుమార్, డిఎస్ఎస్వీఎంకే బాబు (దార శ్రీనివాస్), దార రమేష్, మేడా గణేష్, కొదుమరి సురేష్, చారగుళ్ల చంద్రశేఖర్, మంచికంటి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



# అదుపుతప్పి కాలువలోకి దూసుకుపోయిన ఆర్టీసీ బస్సు

**-ముగ్గురికి తీవ్రగాయాలు. 20 మందికి స్వల్పగాయాలు**

**-ఆటో అడ్డురావడంతో జరిగిన ఘటన**



బూర్గంపాడు, సూర్య( మేజర్ న్యూస్)–ఎదురుగా ఆటో అడ్డురావడంతో అదుపుతప్పి ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు కల్వర్టు పక్కనే ఓ కాలువలోకి దూసుకువెళ్లిన సంఘటన సారపాక–మోతేపట్టీనగర్ మధ్యలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మణుగూరు డిపోకు చెందిన ఆర్టీసీ పల్లెవెలుగు బస్సు(టీఎస్ 28 టీఏ 2219) భద్రాచలం వస్తుండగా సారపాక–మోతేపట్టీనగర్ గ్రామాల మధ్యలో ఓ కల్వర్టు వద్దకు రాగానే ఎదురుగా ఆటో అడ్డురావడంతో ఒక్కసారిగా ఆర్టీసీ బస్సు అదుపుతప్పింది. దీంతో పక్కనే ఉన్న కల్వర్టు వంతెన కిందకు దూసుకుపోయింది. ఈ సంఘటనలో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న 20 మందికి స్వల్పగాయాలవ్వగా మరో ముగ్గురికి తీవ్రంగా గాయాలయ్యాయి. ఈ సంఘటన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు, బూర్గంపహాడ్ సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మరికొందరు యువకులు కలిసి క్షతగాత్రులను భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి హుటాహుటీన తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ ప్రమాదంలో ఆర్టీసీ బస్సు ముందుభాగం దెబ్బతినగా డ్రైవర్ అలీ, కండక్టర్లకు మాత్రం ఎలాంటి గాయాలు కాలేదు. మొత్తం ఆర్టీసీ బస్సులో 35 మంది ప్రయాణిస్తున్నారు. బస్సు అదుపుతప్పిన సమయంలో డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో పెనుప్రమాదం తప్పినట్లయింది. ప్రమాదం జరగడంతో బస్సులో ఉన్నవారంతా ఒక్కసారిగా భయాందోళనలకు గురయ్యారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి పరిస్థితిపై ఆసుపత్రి సూపరింటెండెంట్ రామకృష్ణను అడగ్గా చికిత్సకు వచ్చిన వారిలో ఎవరికీ ప్రాణాపాయం లేదని, స్వల్పగాయాలు మాత్రమే అయ్యాయని, అందులో ముగ్గురికి తీవ్రగాయాలు కావడంతో వారిని ఎక్సరే నిమిత్తం పంపడం జరిగిందన్నారు.



# పోలింగ్‌ను పెంచే విధంగా కృషి చేయాలి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

పోలింగ్ ను పెంచే విధంగా సీపీఐ కార్యకర్తలు కృషి చేయాలని సీపీఐ నాయకులు,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కాశిబోయిన అయోధ్య అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఖమ్మం ఎంపీగా రఘురాంరెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతీ గ్రామంలో సంఘం ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు .సంఘం నాయకులు సైనికుల్లా పని చేయాలని సూచించారు. గెలుపే లక్ష్యంగా సీపీఐ కార్యకర్తలు పని చేయాలని అన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల ను కలిసి ఓట్లు అడగాలని ఆయన కోరారు. పోలింగ్ మేనేజ్మెంట్ చాలా అవసరం అన్నారు.ఈ విలేకర్ల సమావేశంలో సంఘం నాయకురాలు కె.భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పెనుబల్లి మండలంలో 52 పోలింగ్ బూత్ లలో ఓటింగ్ ప్రక్రియ

**- పోలింగ్ బూత్ లలో ఏర్పాట్లు పూర్తి**

**- ఎన్నికల సజావుగా జరిపేందుకు పటిష్ట చర్యలు**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

పార్లమెంటు ఎన్నికలకు పోలింగ్ బూతులలో పోలింగ్ ప్రక్రియకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు. పెనుబల్లి మండలం లోని 33 గ్రామపంచాయతీ లలోని 52 పోలింగ్ బూత్ లలో ఈవిఎం లను తరలించి ఎన్నికల నిర్వహణకు ప్రక్రియన సిద్ధం చేశారు. సోమవారం ఉదయం 7 గంటల నుండి ప్రారంభమై సాయంత్రం 6 గంటల ముగుస్తుంది. పెనుపల్లి మండలంలో 43 వేల 420 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నారు. ఓటర్లు, పోలింగ్ సిబ్బంది సౌకర్యార్థం త్రాగునీరు, ఎయిర్ కూలర్లు ఇతర కనీస సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటుని వినియోగించు కోవలసిందిగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి తాసిల్దార్ గంట ప్రతాప్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పోలింగ్ బూత్ల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు జరగకుండా ఎన్నికలు సజావుగా జరిగేందుకు పోలీస్ శాఖ ప్రతిష్ట చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎస్సై కే వెంకటేష్ తెలిపారు.

# నూతన కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం..









**ఖమ్మం, సూర్య బ్యూరో మే 12:** లోకసభ సాధారణ ఎన్నికల పోలింగ్ పురస్కరించుకుని నూతన కలెక్టరేట్ లో కంట్రోల్ రూం ఏర్పాటుచేసినట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఆదివారం రిటర్నింగ్ అధికారి కంట్రోల్ రూం సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 సెగ్మెంట్ల కు గాను 7 పెద్ద ఎల్ఇడి తెరలను ఏర్పాటుచేసి, వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ ద్వారా పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు పర్యవేక్షనున్నట్లు తెలిపారు.

# రోగులకు వైద్య సభల అందిస్తున్న డాక్టర్ల బృందం

**-విజయవంతమైన నెలనెలా వైద్య శిబిరం**

**-128 మంది రోగులకు వైద్య సేవలు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు,అమరజీవి నూతక్కి గంగాధర్ రావు సేవా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన నెల నెలా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 128 మంది రోగులకు బీపీ,షుగర్ తో పాటు ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో ప్రముఖ జీర్ణకోశ వ్యాధి నిపుణులు డాక్టర్ సి.బారవి ఎంబిబిఎస్, ఎండి, డిఎం,ప్రముఖ జనరల్ వైద్యులు డాక్టర్ కొల్లి అనుదీప్,డాక్టర్ హస్నద్ బాబా ఎంబిబిఎస్, రోగులకు వైద్య సేవలు అందించారు.ఈ సందర్భంగా ఎన్జీఆర్ సేవ కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ సేవా కమిటీ తరపున ప్రతినెల నిర్వహిస్తున్న వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన,ఆదరణ లభిస్తుంద న్నారు.వైద్య శిబిరంలో ప్రధానంగా బీపీ, షుగర్ ఇతర సాధారణ జబ్బులకు చెందిన పేద వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవడం ఎంతో సంతృప్తినిస్తుందన్నారు. పేద వర్గాలకు నేడు వైద్యం అందని ద్రాక్షగా మారిన నేపథ్యంలో తాము నిర్వహిస్తున్న వైద్య శిబిరం ద్వారా ఆయా వర్గాలకు లబ్ధి జరగడం వైద్య శిబిరం నిర్వహణకు మరింత ఉత్సాహాన్నిస్తుందన్నారు. రానున్న కాలంలో వైద్య సేవలతో పాటు మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను కూడా ఎన్జీఆర్ సేవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళికను రూపొందించ నున్నట్లు ఆయన తెలిపారు.ప్రతి నెల వైద్య శిబిరానికి తమ సహాయ సహకారాలు అందిస్తున్న వైద్యుల బృందం,దాతలు, వాలంటీర్లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ వైద్య శిబిరంలో గ్రామీణ వైద్యుల సేవా సంఘం ప్రతినిధులు బండి పుష్ప, బండారుపల్లి నాగేశ్వరరావు,ఎస్.కె తానీష రోగులకు బిపి వైద్య సేవలు అందించారు. వసుంధర ఒకేషనల్ ప్రిన్సిపాల్ ఈగ అనిల్ కుమార్, విద్యార్థులు రోగులకు మందులు పంపిణీ సహాయం చేశా రు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి, కట్టెకోల వెంకటేశ్వర్లు,ఎస్ ఉమామ హేశ్వరి, దండా సూర్యనారా యణ,ఎస్కే అబ్దుల్లా,ఎస్కే రహీం, మంకెనపల్లి నరసింహా రావు, ఏలూరి కోదండ రామారావు,డి నాగేశ్వర రావు,ఎస్ మల్లికార్జున రావు,దండా సైదారావు,రఘు,సతీష్, మైకుబాబు పాల్గొన్నారు.



# నేటి పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

**-ఆరు రూట్లు....312 మంది సిబ్బంది నియామకం**

**-మండలం లో 34 ఉచిత ఆటోలు ఏర్పాటు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం పార్లమెంట్ కు సోమవారం జరగనున్న పోలింగ్ కు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది.నేలకొండపల్లి మండలం లోని మొత్తం 59 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. పోలింగ్ కు అవసరమైన సిబ్బంది 312 మందిని ఏర్పాటు చేశారు.వీటి కోసం ఆరు రూట్ల ను ఏర్పాటు చేశారు.సిబ్బందిని,ఎన్నికల సామాగ్రి ని 14 బస్సుల ద్వారా పోలింగ్ కేంద్రాలకు తరలించారు.ప్రతీ పోలింగ్ కేంద్రం కు పీవో,ఏపీవో, ఓపీవో,పీ.సీ,మైక్రో అబ్జర్వర్ లను కేటాయించారు. మండలం లోని ముజ్జుగూడెం, గువ్వలగూడెం లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించారు.ఈ కేంద్రాల వద్ద ప్రత్యేక బలగాలను ఏర్పాటు చేశారు.32 గ్రామ పంచాయతీలలో వయో వృద్ధులు,దివ్యాంగుల ను



పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు 34 ఉచిత ఆటోలను ఎన్నికలసంఘం ఏర్పాటు చేసింది. పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలను పూర్తి చేశారు. పోలింగ్కు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి సిద్ధంగా ఉన్నారు. ఏర్పాట్లను మండల కోడ్ ఆఫ్ కండక్టు అధికారి ఎంపీడీవో ఎం ఎర్రయ్య ఆదివారం పరిశీలించారు. ఆరు రూట్లకు సెక్టోరియల్ అధికారులుగా సిహెచ్ శివ ( మండల పంచాయతీ అధికారి ), అరుణ (వ్యవసాయ అధికారి), ఓం ప్రకాష్, ( మిషన్ భగీరథ డి ఈ ఈ ), మన్మధరావు (ఇరిగేషన్ డి ఈ ఈ ), శరత్ బాబు( రైతు శిక్షణ కేంద్రం ఖమ్మం ఏవో)లను నియమించారు.

# పలు చోట్ల నగదు పట్టివేత.....

**సూర్య మేజర్ న్యూస్**

కూసుమంచి మండలం దేవునితాండ వద్ద బీఆర్ఎస్ పార్టీ వారు ఓటర్లకు పంచడానికి తీసుకెళ్తున్న రూ. 99,94,000 లను నిఘా అధికారులు పట్టుకొని, నగదు జప్తుచేసి, కేసు నమోదుచేశారని ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.పి.గౌతమ్తెలిపారు.మధిర మండలం నారాయణపురం వద్ద ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు రూ. 1.70 లక్షలు పంపిణీకి తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేశామనిఖమ్మం పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి గౌతమ్ తెలిపారు. మధిర మండల కేంద్రంలో ఓటర్లకు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీకి చెందినవారు నగదు పంచుతుండగా పట్టుకొని కేసు నమోదుచేశామన్నారు. మధిరలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు ఓటర్లకు పంచడానికి తరలిస్తున్న రూ. 4,29,500 లను జప్తు చేసి, కేసు నమోదుచేశామన్నారు. ఖమ్మం ఒకటవ టౌన్ పరిధిలో ఓటర్లకు పంచడానికి తీసుకెళ్తున్న రూ. 45,650 లను జప్తు చేసి కేసు నమోదు చేశామన్నారు. కారేపల్లి వద్ద బిజెపి కి చెందిన వారు రూ. 3,46,500 లను ఓటర్లకు పంచడానికి తరలిస్తుండగా నిఘా బృందాలు పట్టుకొని, నగదు జప్తుచేసి కేసు నమోదు చేశామన్నారు. రాజకీయ నేతలు ఓటర్లను





ప్రలోభాలకు గురిచేయడం చేస్తే, సంబంధిత అభ్యర్థులపై కేసు నమోదు చేయడం, నగదు, మెటీరియల్, వాహనాల జప్తు చేయడం జరుగుతుందన్నారు. ఘటనలో దొరికిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని కఠినచర్యలు చేపట్టడం జరుగుతుందని రిటర్నింగ్ అధికారి అన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నైతికతతో ఓటు వేయాలని, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల వారు తమవంతు సహకారం అందించాలని రిటర్నింగ్ అధికారి కోరారు.

# మండల వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు







- అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు
- వంద మంది పోలీసులతో భారీ బందోబస్తు
- సబ్ ఇన్స్ స్పెక్టర్ మాచినేని రవి

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)– పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చంద్రుగొండ మండల వ్యాప్తంగా 144 సెక్షన్ విధించడం జరిగిందని. సబ్ ఇన్స్ స్పెక్టర్ మాచినేని రవి తెలిపారు. నేడు మండల వ్యాప్తంగా జరుగుతున్న పోలింగ్ కేంద్రాల వద్ద ఒక సీఐ, ముగ్గురు ఎస్సైలు, పారా మిలటరీ బలగాలు, సుమారు వందమంది పోలీసులతో భారీ బందోబస్తు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఎండలు తీవ్రత అధికంగా ఉండటంతో ప్రజలందరూ ఉదయమే పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోలింగ్ ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకే జరుగుతుందన్నారు. పోలింగ్ ప్రక్రియ ముగిసేవరకు పోలింగ్ కేంద్రాలకు సుమారు 200 మీటర్ల దూరం వరకు ఎలాంటి వ్యాపార సముదాయాలు నిర్వహించరాదన్నారు. అలాగే వాహన పార్కింగ్ కూడా చేయరాదన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చేవారు. తమతో పాటు సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, ఎట్టి పరిస్థితుల్లో తీసుకురావద్దన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఇప్పటికే వివిధ రాజకీయ పార్టీలకు చెందిన వారిని, గతంలో పాత కేసులు ఉన్న వారిని, గుర్తించి 300 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎన్నికలవేళ గ్రామాల్లో అల్లర్లకు పాల్పడిన, ఘర్షణ వాతావరణం సృష్టించిన అట్టి వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కావున ఎన్నికల నియమాలని దృష్టిలో పెట్టుకొని మండల ప్రజలందరూ పోలీసు వారికి సహకరించాలన్నారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన వారందరూ నిర్భయంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# పార్లమెంటు పోలింగ్ కు సర్వం సిద్ధం

**-ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ**






చంద్రుగొండ/ అన్నపురెడ్డిపల్లి సూర్య (మేజర్ న్యూస్) – ఉమ్మడి మండలంలోని చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, మండలాల్లో పార్లమెంటు ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్ల ఇరు మండలాల అధికారులు తెలిపారు. ఆదివారం సాయంత్రం జిల్లా కేంద్రం నుండి పోలింగ్ కేంద్రాలకు ఈవీఎం బాక్సులతో, సిబ్బంది, చేరుకున్నారు. నేడు జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో లో విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు, డ్రింకింగ్ వాటర్, వయోవృద్ధుల కోసం వీల్ చైర్లు, మరుగుదొడ్లు, టెంట్లు, ఏర్పాటు చేశారు అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద వైద్య ఆరోగ్య సిబ్బందిని కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికలు ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని. ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఓటర్లు ఉదయం పూటే పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. చంద్రుగొండ మండల వ్యాప్తంగా 27 పోలింగ్ కేంద్రాలు ఉండగా 23,565 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో పురుషులు 11,532 మహిళలు 12032 మంది ఉండగా అన్నపురెడ్డిపల్లి మండలంలో 20 పోలింగ్ కేంద్రాల్లో 16,628 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు ఇందులో పురుషులు 8247 మంది మహిళలు 8381 ఉన్నారు . పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియను ఇరు మండలాల తహశీల్దార్లు బి సంధ్యారాణి, జగదీశ్వర్ ప్రసాద్, ఎంపీడీవోలు బి అశోక్, కావూరి మహాలక్ష్మి, ఎస్సైలు మాచినేని రవి, సిహెచ్ చంద్రశేఖర్, సెక్టోరియల్ అధికారి సాయికృష్ణ, పర్యవేక్షిస్తున్నారు.

## తాగునీటి కోసం అల్లాడుతున్న గోల్యాతండా గ్రామం





టేకులపల్లి సూర్య(మేజర్ న్యూస్) – గత నాలుగు నెలల నుండి మిషన్ భగీరథ నీటి సరఫరా లేక టేకులపల్లి మండలం గోలియ తండా గ్రామపంచాయతీ ప్రజలు అవస్థలు పడుతున్నారు. గ్రామ ప్రజలు పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ తహసిల్దార్, పంచాయితీ ఇంచార్జి సెక్రటరీ కిరణ్ కు సంప్రదించిన ఎవరు స్పందించడం లేదని గ్రామస్తులు తెలిపారు. నీటి సరఫరా సమస్య ఎక్కడ ఉంది తెలుసుకునేందుకు ఇన్చార్జి కార్యదర్శి కిరణ్ అక్కడక్కడ గోతులు తవ్విన ఎక్కడికక్కడే లీకులమయం అవుతుందని గ్రామస్తులు తెలిపారు. మంచినీరు లేక తవ్విన గుంటల నుంచి నీరును మోస్తున్న గ్రామస్తులు. ఇప్పటికైనా స్పెషల్ అధికారులు పంచాయతీ కార్యదర్శి పట్టించుకొని మంచినీటి సౌకర్యం కల్పించాలని వేడుకుంటున్నారు. పంచాయతీకి చెందిన వాటర్ ట్యాంక్ ఉన్న సరఫరా అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా శంకరాచార్యుల జయంతి మహోత్సవం

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– ప్రభుత్వ ఆమోదం పొందిన కొత్తగూడెం రామాటాకీస్ రోడ్ నందుగల శ్రీశంకరాచార్య శ్రీవిద్యాపీఠంలో (శంకరమఠం)శంకరాచార్యుల జయంతి మహోత్సవాన్నీ శ్రీ విద్యోపాసకులు, విద్వాంసులు అయిన డాక్టరేట్ గ్రహీత కొచర్ల సురేష్ కుమార్ గురువు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ప్రముఖ వైద్యులు న్యాయవాదులు, ఉపాధ్యాయులు వ్యాపారావేత్తలు, ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

